క్లుప్తంగా

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి



హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న వీరమల్లు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పులిగిల్ల వీరమల్లు యాదవ్ ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 10ఏళ్లుగా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 33 రకాల భూములను 50 ఏళ్లుగా కాపాడుకుంటూ వస్తున్న రెవెన్యూ వ్యవస్థను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని తెలిపారు. ధరణి పేరుతో భూములను బీఆర్‌ఎస్ నాయకులకు కట్టబెట్టిందని అన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి

మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లాని పాపారావు అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. దీంతో అతడి మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, నాగెల్లి అరుణ్‌కుమార్, బర్పటి ఉపేందర్, తీగల వెంకన్న, రేట్నేని శ్రీనివాస్‌రావు, దగ్గుల మల్లయ్య, సందీప్‌రావు, రామచంద్రు, మారెల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా మధు



సమావేశంలో పాల్గొన్న నాయకులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఆదివారం వడ్డెర సంఘం ఐక్యత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తూర్పుగూడెం గ్రామానికి చెందిన కొంతం మధు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలక్రిష్ణ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొంతం మధుకు నియామకపత్రాన్ని అంజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వరికుప్పల రాములు, ఓర్సు వెంకన్న, కొడిదల వెంకన్న, కొంతం అశోక్, ఓర్సు ఉపేందర్, వెంకన్న, ఎల్లయ్య, ఓర్సు చంద్రయ్య, ఆలకుంట్ల లక్ష్మయ్య, విజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధురాలికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కొమ్ము గోపాల్ సతీమణి, తెలంగాణ సాయుధపోరాట యోధురాలు కొమ్ము యల్లమ్మ ప్రథమ వర్ధంతిని ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆరాధ్యఫౌండేషన్ సభ్యుడు ఆకారపు శ్రీను రోడ్డు ప్రమాదానికి గురి కాగా అతడిని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆచారి, జైపాల్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, కొమ్ము విజయ్‌కుమార్, శిగ రవికుమార్, గిరిబాబు, జలందర్, శివ, ఉదయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా పనిచేయాలి

అనంతగిరి : ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే బీజేపీకి బుద్ధిచెబుతామన్నారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీను, నాయకులు చిన్నం బాబు, కార్తీక్, కిరణ్, మహేష్, రవి, శ్రావణ్‌కుమార్, అజిత్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

● ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యేగా తనను 52వేల భారీ మెజార్టీతో గెలిపించిన పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందనున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. అంచలంచెలుగా ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో గత పదిహేనేళ్లుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే లేక పార్టీ శ్రేణులు అనేక ఇబ్బందులు పడ్డారని.. ఇక నుంచి ఇబ్బందులు ఉండవని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, సామ అభిషేక్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కె. అవిలయ్య, దాసరి సోమయ్య, దేశగాని పాపయ్యగౌడ్, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, బైరబోయిన మహరాజ్, ఎ. వెంకటస్వామి, అమీనుద్దీన్, కృష్ణమూర్తి, సురేందర్, గుయ్యని బాబు, నిద్ర సంపత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలని వినతి

గ్రామపంచాయతీల్లో 1988 నుంచి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఆదివారం అర్వపల్లిలో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, సీనియారిటీ ప్రకారం క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం రూ. 21వేలు చెల్లించాలని, కారుణ్య నియమకాలు చేపట్టాలని, బీమా పథకం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఊట్కూరి భీముడు, జిల్లా ఉపాధ్యక్షుడు బోయపల్లి వీరయ్య, కుంభం రామ్మూర్తి, ఖమ్మంపాటి రవి, బోయపల్లి జలంధర్, ఎస్. సతీష్, శ్రీరాములు, సోమనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



అర్వపల్లిలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

అర్వపల్లి : గతేడాది ఏప్రిల్‌లో వడగళ్ల వానతో వరి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. అర్వపల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గతేడాది ఏప్రిల్‌లో జాజిరెడ్డిగూడెం మండలంలో కురిసిన వడగళ్ల వర్షానికి సుమారు 6 వేల ఎకరాల్లో వరిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. రైతులు రూ. ఏడుకోట్ల మేర నష్టపోయారని తెలిపారు. నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే సీపీఎం, రైతుసంఘాల ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టామని చెప్పారు. జిల్లా మంత్రి, కలెక్టర్లు వెంటనే జోక్యం చేసుకొని రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మట్టిపల్లి సైదులు, కోట గోపి, శిగ వెంకన్న, సంపతి వెంకన్న, శిగ శ్రీను, శ్రీకాంత్, రవికుమార్, చెన్నబోయిన వీరయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన తెలంగాణ సాయుధపోరాట యోధురాలు కొమ్ము యల్లమ్మ ప్రథమ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యల్లమ్మ చిత్రపటానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. యల్లమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నివాళులర్పించిన వారిలో నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, గోపి, శిగ వెంకన్న, శ్రీను, రవికుమార్, విజయ్ పాల్గొన్నారు.

ఫౌండేషన్ సేవలు అభినందనీయం



బహుమతులు అందజేస్తున్న సంస్థ సభ్యులు

సూర్యాపేటటౌన్ : దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవలు అందించడం అభినందనీయమని జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్దన్ అన్నారు. దశరథ హరికృష్ణ స్మారక వార్షిక పోటీలను ఆదివారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు, మెడల్స్, షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ కె.సురేష్‌కుమార్, లింగాల శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి శ్రావణ్‌కుమార్, చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డి, సుధీర్‌రెడ్డి, కోటయ్య, సాలయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా బోడ బాలస్వామి

నాగారం : బహుజన సమాజ్ పార్టీ నాగారం మండల అధ్యక్షుడిగా ఫణిగిరి గ్రామానికి చెందిన బోడ బాలస్వామిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బోడ బాలస్వామికి నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం బాలస్వామి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఎర్ర యాకుబ్, తీగల వంశీ తదితరులు పాల్గొన్నారు.

రాములు కుటుంబ సభ్యులకు పరామర్శ



వర్దెల్లి రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : కొత్తగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వర్దెల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం వర్దెల్లి రాములు దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వర్దెల్లి రాములు కుటుంబ సభ్యులైన వర్దెల్లి శ్రీహరి, కృష్ణలను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, తిరుమల ప్రగడకిషన్‌రావు, రాజయ్య ఉన్నారు.

దేశవ్యాప్త బంద్ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



గోరెంట్లలో మాట్లాడుతున్న కోట గోపి

ఆత్మకూర్ (ఎస్) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే కార్మిక పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం ఉపేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో పారిశ్రామిక సమ్మె -గ్రామీణ భారత్ బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం ఉపేందర్ మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి బడా కంపెనీల యజమాన్యాలకు వత్తాసు పలుకుతోందన్నారు. 8 గంటల పని విధానం రద్దు చేసి, 12 గంటల విధానాన్ని అమలు చేస్తూ కార్పొరేట్లకు శ్రమను దోచిపెడుతున్నారని విమర్శించారు. పీఎఫ్, ఈఎస్‌ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తూ, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మోదీ ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో క్లెయిమ్‌లు సకాలంలో మంజూరు చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందురు అబ్బయ్య, నల్లగట్టు ప్రవీణ్, జతంగి వెంకన్న, గడ్డం అశోక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, బ్రహ్మచారి, రాంమూర్తి, ఎల్లయ్య, మల్లారెడ్డి, మల్లయ్య, వీరయ్య, చంద్రయ్య, హనుమంతు, రామచంద్రు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సూర్యాపేట టౌన్ : సూర్యాపేటలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1979–81 సంవత్సరంలో హెచ్‌ఈసీ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక సాయి బృందావన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రఘు, వెంకట్రావు, సత్యం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–2004లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలలో విద్యనభ్యసించేందుకు సింగారెడ్డిపాలెం నుంచి వచ్చే విద్యార్థుల రవాణా చార్జీల కోసం రూ.7వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, నారాయణ, పూర్ణాచారి, ప్రతాప్‌రెడ్డి, భిక్షం, శ్రీనివాస్, సురేష్, నర్సరాజు, ఆర్గనైజర్‌లు గౌర్ల శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాసచారి, తాడూరి లింగయ్య, ఎ. సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–2003 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, శేఖర్, వెంకన్న, హరికృష్ణ, కృష్ణారెడ్డి, భద్రారెడ్డి, శ్రీనివాస్, యోగీశ్వర్, వీరసోములు, మనోజ్, అంజయ్య, పూర్వ విద్యార్థులు గోల్డ్ సతీష్, సైదులు, రమేష్, హరీష్, ఉమ, సమ్మక్క, కళింగ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : అనంతారంలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు



మద్దిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

7న బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం



నాగారంలో మాట్లాడుతున్న ఉప్పలయ్య

నాగారం : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 7న తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ విస్తృత సమావేశం ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. సన్నాహక సమావేశానికి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, యానాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, కేశగాని అంజయ్య, చిల్లర చంద్రమౌళి, పాదిల రమేష్, కూరం వెంకన్న, వేణుగోపాల్‌రెడ్డి, మల్యాల అశోక్, సుధాకర్, మహేందర్, అంజయ్య, తీగుళ్ల యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీలో డిజిటల్ బోధన

● అర్వపల్లి కస్తూరిబా పాఠశాలకు చేరిన కంప్యూటర్లు, డిజిటల్ స్క్రీన్‌లు
● విద్యార్థినులకు త్వరలో అందనున్న సాంకేతిక విద్య



కేజీబీవీకి చేరిన కంప్యూటర్లు, డిజిటల్ స్క్రీన్‌లు

అర్వపల్లి : అర్వపల్లిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో డిజిటల్ బోధనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే జాజిరెడ్డిగూడెం మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ పాఠాలు కొనసాగుతుండగా.. ఇటీవల అర్వపల్లిలోని కేజీబీవీకి కూడా డిజిటల్ బోధనకు సంబంధించిన సామగ్రి చేరింది. దీంతో 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినులకు త్వరలో డిజిటల్ పాఠాలు ప్రారంభం కానున్నాయి.

8 కంప్యూటర్లు, ఇతర సామగ్రి రాక..

అర్వపల్లిలోని కేజీబీవీలో 200 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి డిజిటల్ పాఠాల బోధన కోసం 8 కంప్యూటర్లు, ప్రింటర్, స్కానర్, డిజిటల్ స్క్రీన్‌లు పాఠశాలకు వచ్చాయి. వీటిని బిగించడం కోసం విద్యాలయంలో అవసరమైన ఎలక్ట్రికల్ పనులు చేపట్టారు. త్వరలో సామగ్రిని బిగించి విద్యార్థినులకు డిజిటల్ బోధన అందించనున్నారు. కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వనున్నారు.

సంతోషంగా ఉంది



“మా కేజీబీవీలో డిజిటల్ పాఠాలు ప్రారంభించనుండటంతో ఎంతో సంతోషంగా ఉంది. అలాగే కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వనున్నారని చెబుతున్నారు. కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ పాఠాలతో చదువుల్లో రాణిస్తాం.

– హర్షిత, 9వ తరగతి, కేజీబీవీ

విద్యార్థులకు ప్రయోజనం



“కస్తూరిబా పాఠశాలలో డిజి టల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుతో విద్యార్థినులకు ఎంతో మేలు జరుగుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యార్థినుల ఉన్నత చదువులకు, ఉత్తీర్ణత శాతం పెరుగుటకు దోహదపడుతుంది. పోటీ ప్రపంచంలో డిజిటల్ విద్య ఎంతో అవసరం.

– జి.నాగరాణి, ప్రత్యేక అధికారిణి

నూతన కార్యవర్గం ఎన్నిక

నూతనకల్ : వెంకెపల్లి గ్రామంలో భగత్‌సింగ్ యూత్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చూడి విజయ్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మారోజు సదానందచారి, మండలి సతీష్, ఉపాధ్యక్షుడిగా కట్టపోలోజు సతీష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి మహేష్, సహాయ కార్యదర్శిగా దిలీప్‌రెడ్డి, కోశాధికారిగా మనోజ్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా కట్టపోలోజు వెంకటచారి, క్రీడా విభాగం అధ్యక్షుడిగా పబ్బతి సుమన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రతిభ కనబర్చిన క్రీడాకారిణికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న దాతలు

ఆత్మకూర్ (ఎస్) : ఇటీవల రాష్ట్రస్థాయి 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించి ప్రతిభ కనబర్చిన మండల కేంద్రానికి మేడి అనూషకు ఆదివారం దాత బి.శివకృష్ణ రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన అధ్యక్షుడు తంగెళ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, నిబద్ధతతో సాధన చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదన్నారు. పేద విద్యార్థిని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అమెరికాలో ఉంటున్న తన శిష్యుడు శివకృష్ణకు విషయాన్ని తెలపడంతో ఆర్థికసాయం చేసేందుకు ముందుకు వచ్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే.అబ్దుల్లా, వి.సత్యనారాయణరావు, ఎన్.భిక్షారెడ్డి, నగిరే పర్వతాలు, గునగంటి భిక్షం, మేడి కృష్ణ పాల్గొన్నారు.

పంచాయతీ మాజీ పాలకవర్గానికి సన్మానం



మాజీ సర్పంచ్ స్వాతీరవీందర్‌నాయక్ దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ, తదితరులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని సూర్యానాయక్‌తండా గ్రామ పంచాయతీ మాజీ పాలకవర్గాన్ని ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లూనావత్ స్వాతిరవీందర్‌నాయక్, ఉపసర్పంచ్ సుజాత, ప్రత్యేక అధికారి ఎల్. చరణ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బిక్కునాయక్, సుజాత, తారాదేవి, వెంకన్న, వీరయ్య, భిక్షం, ప్రభాకర్, భద్రు, వీరన్న, వెంకన్న, మాజీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎస్‌ఐ మహేందర్ నాథ్‌కు సన్మానం

అర్వపల్లి : అర్వపల్లి నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఇందనూరి మహేందర్ నాథ్‌ను ఆదివారం అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బందెల అర్వపల్లి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో బందెల ఆంజనేయులు, బందెల రామకృష్ణ, బందెల పరశురాములు, సురేష్, చెరుకు తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మండడి పద్మారెడ్డి కోరారు. ఆదివారం ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, రామచంద్రం గౌడ్, ఐతె శ్రీనివాస్, లక్ష్మణ్, గణేష్, కృష్ణమాచారి, కాలియా పాల్గొన్నారు.

వేమన పద్యాలతో ఆత్మజ్ఞానం

నూతనకల్ : వేమన పద్యాలతో ఆత్మజ్ఞానం పెంపొందుతుందని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు గుండెపుడి అన్నారు. ఆదివారం వెంకెపల్లిలో త్రైత సిద్ధాంత భగవద్గీత, వేమన పద్యాల గ్రంథాల్లోని అంశాలపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉమేష్, మన్సూర్, అంజి, స్వాతి, అనిత పాల్గొన్నారు.

ఓబీసీ జాబితాలో చేర్చాలి



ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆరె కులస్తులు

తిరుమలగిరి : ఆరె కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలని, ఛత్రపతి శివాజీ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆరె కులస్తుల నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నర్సయ్య, ఉమేష్, మోహన్, చందర్‌రావు, రమేష్, రాజు, నర్సింహాస్వామి, శివాజీ, నరేష్, వీరన్న పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన

మద్దిరాల : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్‌ఐ మధు నాయుడు అన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్‌పై మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ నాగయ్య, వాహనదారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

19నుంచి బ్రహ్మోత్సవాలు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి కోరారు. ఆదివారం స్థానిక దేవాలయంలో ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 19 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న యోగానందచారి